ANNEXURE 47
FORMATS C-1 TO C-8 AND CA
FORMAT C-1

(For candidates to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per Judgment dated 25 September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name and address of Candidate : **THOTA THRIMURTHULU,** S/o. (Late) PUNDARIKAKSHULU, D. No. 34-15-38/055FTF4, VIJAYA LAKSHMI NAGAR, REVENUE WARD NO. 15, MANDAPETA 533 308, MANDAPETA MANDAL, Dr.B.R.A.K. Dt. (AP)

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **A.P. LEGISLATIVE ASSEMBLY**

*Name of the Constituency : **48 - MANDAPETA ASSEMBLY CONSTITUENCY.**

I THOTA THRIMURTHULU, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1. SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI ADDL. DISTRICT JUDGE, VISAKHA-PATNAM. 2. Cr.No. 128/2024 of Mandapeta Town PS under Investigation. 3. Cr.No. 101/2024 of Mandapeta Rural PS under Investigation.	1) Cr. No. 1/97, SC No. 2/2008 OF DRAKSHARAMA PS, Dr.B.R. AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH. 2) Cr.No. 128/2024 of Mandapeta Town PS, DR B.R. Ambedkar Konaseema District, 3) Cr.No. 101/2024 of Mandapeta Rural PS Dr.B.R. Ambedkar Konaseema District	1) ACCUSED IS CONVICTED, CRIMINAL APPEAL IN AS 261/2024 PENDING BEFORE THE HON'BLE A.P. HIGH COURT. 2) -NO- UNDER IN-VESTIGATION 3) -NO- UNDER INVESTIGA-TION	CANDIDATE/ACCUSED IS CONVICTED U/S. 235(2) Cr.P.C. FOR THE CHARGE U/S. 342 OF IPC AND SENTENCED TO SUFFER SIMPLE IMPRISONMENT FOR 6 MONTHS. ACCUSED ALSO CONVICTED FOR THE OFFENCE U/S 506(2) OF IPC AND SENTENCED TO SUFFER SIMPLE IMPRISONMENT FOR 6 MONTHS AND ALSO FINE AMOUNT OF RS.2,000/- ACCUSED IS ALSO CONVICTED FOR THE CHARGE U/S. 323 R/W. 34 OF IPC ON TWO COUNTS AND ACCORDINGLY SENTENCED TO SUFFER SIMPLE IMPRISONMENT FOR 6 MONTHS EACH FOR TWO COUNTS. ACCUSED IS ALSO CONVICTED FOR THE CHARGE U/S.3(1)(III) OF SC & ST (POA) ACT, 1989 AND ACCORD-INGLY SENTENCED TO SUFFER SIMPLE IM-PRISONMENT FOR 18 MONTHS AND ALSO FINE OF RS. 20,000/- IDSI FOR TWO MONTHS. ACCUSED IS ALSO CONVICTED FOR THE CHARGE U/S. 3(1)(X) OF SC & ST (Poa) ACT, 1989 AND ACCORD-INGLY SENTENCED TO SUFFER SIMPLE IM-PRISONMENT FOR 18 MONTHS AND ALSO TO PAY FINE OF RS.20,000/- IDSI FOR TWO MONTHS. ALL THE SENTENCES WARDED FOR THE CHARGES UNDER IPC AS WELL AS SC & ST (POA) ACT, 1989 AS RE-FERRED ABOVE SHALL RUN CONCURRENTLY.

(B) Details about cases of conviction for Criminal Offences

Sl. No.	Name of Court & Date (s) of Order (s)	Description of offices (s) & Punishment imposed	Maximum Punish-ment Imposed
1	1. SPL. SESSIONS JUDGE FOR TRAIL OF CASES UNDER SC & ST (POA) ACT CUM XI	CANDIDATE/ ACCUSED IS CONVICTED U/S. 235(2) Cr.P.C. FOR THE CHARGE U/S. 342 OF IPC AND SENTENCED TO SUFFER SIMPLE IM-PRISONMENT FOR 6 MONTHS. ACCUSED ALSO CONVICTED FOR THE OFFENCE U/S. 506(2) OF IPC AND SENTENCED TO SUFFER SIMPLE IM-PRISONMENT FOR 6 MONTHS AND ALSO FINE AMOUNT OF Rs.2,000/-	18 MONTHS
	ADDL. DISTRICT JUDGE, VISAKHA-PATNAM. Dt. 16th day of April, 2024	ACCUSED IS ALSO CONVICTED FOR THE CHARGE U/S. 323 R/W. 34 OF IPC ON TWO COUNTS AND ACCORDINGLY SENTENCED TO SUFFER SIMPLE IMPRISONMENT FOR 6 MONTHS EACH FOR TWO COUNTS. ACCUSED IS ALSO CONVICTED FOR THE CHARGE U/S.3(1)(iii) OF SC & ST (POA) ACT, 1989 AND ACCORDINGLY SENTENCED TO SUFFER SIMPLE IMPRISONMENT FOR 18 MONTHS AND ALSO FINE OF Rs. 20,000/- IDSI FOR TWO MONTHS. ACCUSED IS ALSO CONVICTED FOR THE CHARGE U/S. 3(1)(x) OF SC & ST (poa) ACT, 1989 AND ACCORDINGLY SENTENCED TO SUFFER SIMPLE IMPRISONMENT FOR 18 MONTHS AND ALSO TO PAY FINE OF Rs.20,000/- IDSI FOR TWO MONTHS. ALL THE SENTENCES WARDED FOR THE CHARGES UNDER IPC AS WELL AS SC & ST (POA) ACT, 1989 AS REFERRED ABOVE SHALL RUN CONCURRENTLY.	

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

THOTA THRIMURTHULU - CANDIDATE FOR YSRCP
48 - MANDAPETA ASSEMBLY CONSTITUENCY,
MANDAPETA/Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, A.P.

యువతకు వైఎస్సార్ సీపీ భరోసా



ద్రాక్షారామ మార్కెట్‌లో సూర్యప్రకాశ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు



ద్రాక్షారామలో ప్రచారం చేస్తున్న సూర్యప్రకాశ్



రామచంద్రపురం కవలవారి సావరం ప్రచారంలో దివ్యశ్రీ చైర్‌పర్సన్ శ్రీదేవి తదితరులు

- టీడీపీ మేనిఫెస్టోను తిరస్కరిస్తున్న ప్రజలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్

రామచంద్రపురం/రామచంద్రపురం రూరల్: సాధ్యం కాని, మోస పూరిత హామీలతో మోసగాడు మళ్లీ వస్తున్నాడని, ఇది గ్రహించిన ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను తిరస్కరిస్తున్నారని, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన మేలును వివరిస్తూ మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. చిత్తశుద్ధితో సాధ్యమయ్యే హామీలతో వైఎస్సార్ సీపీ యువతకు మార్గదర్శకం చూపిస్తుంటే, సాధ్యం కాని హామీలతో యువతను టీడీపీ మోసం చేస్తోందని విమర్శించారు. 2014 మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, నాడు–నేడు, స్కిల్ సెంటర్ల ఏర్పాటుతో నైపుణ్య శిక్షణ అందిస్తూ, సచివాలయ వ్యవస్థతో ఉద్యోగాలను అందించిన వైఎస్సార్ సీపీ.. ప్రస్తుత మేనిఫెస్టోలో హామీల అమలుకు భరోసా ఇస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో మోసం చేసే పార్టీకి యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు అసత్య, విష ప్రచారం మొదలుపెట్టారని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూములు ఇచ్చేవారే కానీ, చంద్రబాబులా భూములు దోచుకునేవారు కాదని, ఈ విషయం ఏ రైతును అడిగినా చెబుతారన్నారు. మోసాల చంద్రబాబు మరో కొత్త మేనిఫెస్టోతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు బయలుదేరారని విమర్శించారు. అప్పట్లో ఓట్ల కోసం చంద్రబాబే స్వయంగా సంతకం పెట్టి ప్రతి ఇంటికీ మేనిఫెస్టో పంపించారని. అందులో రైతన్నకు రుణమాఫీ అని చెప్పి, గెలవగానే మోసం చేసి చివరకు నట్టేట ముంచారని దుయ్యబట్టారు. డ్వాక్రా పొదుపు సంఘాల రుణాల మాఫీ అని చెప్పి అక్కచెల్లెమ్మలను అప్పులపాలు చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. వలంటీర్లు మళ్లీ ఇంటికి రావాలన్నా, పథకాలన్నీ అమలు జరగాలన్నా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలని, ఇందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ అంబటి భవాని, రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యాం, వైస్ ఎంపీపీ శాఖా బాబి, సర్పంచ్‌లు అనిశెట్టి రామకృష్ణ, పెమ్మిరెడ్డి దొరబాబు, యల్లమిల్లి సతీష్‌కుమారి, ఎంపీటీసీ నున్న సత్యవతి, పార్టీ నేతలు పెమ్మిరెడ్డి మురళి, మాగాపు అమ్మిరాజు, కర్రి అబ్బు, నరాల ఏడుకొండలు, అడవికుమార్, కట్టా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజామోదమైన మేనిఫెస్టో

గత 58 నెలల వైఎస్సార్ సీపీ పాలనలో 99 శాతం హామీలను అమలు చేసి, తిరిగి ప్రజామోదమైన, అమలు సాధ్యమైన మేనిఫెస్టోను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ భార్య దివ్యశ్రీ, మున్సిపల్ చైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 18వ వార్డు కవలవారి సావరం, ఇతర ప్రాంతాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. మళ్లీ వలంటీర్లు ఇంటికి రావాలన్నా, సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సూర్యప్రకాశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్లు కేతా సుజాత, బాసిన నాగమణి, పార్టీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీదేవి, నాయకులు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, గంటా దుర్గారాం తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో నేతల ప్రచారం

పట్టణంలోని పలు వార్డుల్లో పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నేతలు, కౌన్సిలర్లు ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేశారు. సంక్షేమ పథకాల ద్వారా జరిగిన మేలును వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సూర్యప్రకాశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ చైర్మన్లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కేతా శ్రీను, నాయకులు మట్టా బాబులు, కోటిపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రకాశ్‌కు టైలర్ సంఘం మద్దతు



సూర్యప్రకాశ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యులు

కె.గంగవరం: మండలానికి చెందిన ఛాయాసోమేశ్వర టైలరింగ్ సంఘం రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సంఘ సభ్యులు ద్రాక్షారామలో ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. సంఘ అధ్యక్షులు కుడుపూడి చంద్రరావు, సభ్యులు మేడిశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

సూర్యప్రకాశ్‌కు వివిధ వర్గాల మద్దతు

రామచంద్రపురం రూరల్: ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు రామచంద్రపురం పట్టణం, రూరల్, కె.గంగవరం, కాజులూరు మండలాలకు చెందిన సుమారు 400 మంది పాస్టర్లు మంగళవారం సంఘీభావం ప్రకటించారు. వెంకటాయపాలెంలో ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో , సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌కు మద్దతుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ద్రాక్షారామలోని లక్ష్మీ గణపతి టాక్సీ స్టాండ్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వెంకటేశ్వరరావు(అబ్బు) నేతృత్వంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి సూర్యప్రకాశ్ పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ శాకా బాబీ, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరంపూడి శ్రీను, వలీ బాషా, గౌరవాధ్యక్షుడు ఉప్పు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు అప్పాపంతుల రామ్‌దీప్తి, కోశాధికారి కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో ముందుండే వ్యక్తి తోట

- కుమార్తె శ్రీలక్ష్మి, కోడలు ప్రత్యూష
- 29వ వార్డులో ఇంటింటి ప్రచారం



29వ వార్డులోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద ప్రచారం

మండపేట: ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎప్పుడూ ముందుండే నాయకుడు అని ఆయన కుమార్తె కొట్టు శ్రీలక్ష్మి, కోడలు తోట ప్రత్యూష పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారివురూ వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి బుధవారం పట్టణంలోని 29వ వార్డు విజయలక్ష్మి నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ ఆ ప్రాంతంలోని ఓటర్లకు వారిద్దరినీ పరిచయం చేశారు. ప్రతి అపార్ట్ మెంట్‌కు వెళ్లి ఫ్లాట్లలో ఉండే ఓటర్లను కొట్టు శ్రీలక్ష్మి, తోట ప్రత్యూష కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా త్రిమూర్తులు పోటీ చేస్తున్నారని ఆయనను ఆశీర్వదించాలని వారు కోరారు. ప్రచారంలో పోతంశెట్టి ప్రసాద్, శెట్టి కల్యాణి, మలసాని సీతామహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, సీనియర్ నాయకురాలు పాలంకి కమల, తటవర్తి చంద్రావతి, రెడ్డి రత్తయ్య, కేవీ రమణ, కోనాల చంద్రబోస్, పేపర్తి సత్యనారాయణ, సూరంపూడి సత్య ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరోనాలో కిలో బియ్యమైనా ఇచ్చావా?

ఎమ్మెల్యే వేగుళ్లపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ధ్వజం



అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తోట త్రిమూర్తులు

మండపేట: కరోనా విపత్కర సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా కాకుండా రైస్ మిల్ యజమానిగా పేదలకు ఒక కిలో బియ్యం అయినా సాయం అందించావా? అని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును వైఎస్సార్ సీపీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు నిలదీశారు. బుధవారం 4వ వార్డులోని అగ్నికుల క్షత్రియుల ఆలయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండపేట మత్స్యకార సంఘం అధ్యక్షుడు కాటా గోపి అధ్యక్షత వహించారు. తోట మాట్లాడుతూ కరోనా వచ్చినపుడు వేగుళ్ల యంత్రాంగం, ఆయన వందిమాగదులు పత్తా లేకుండా పోయారన్నారు. ఎన్నికల సమయంలో మాత్రం డబ్బు పంచడానికి ఆయన యంత్రాంగం ముందుంటుందని ఎద్దేవా చేశారు. రూ.కోటి వ్యయంతో ద్వారపూడిలో మత్స్యకారులకు కల్యాణ మండపం నిర్మిస్తామని ప్రకటించారు. ఎంపీలు మోపిదేవి వెంకట రమణారావు, చింతా అనురాధ నిధుల నుంచి రూ 20 లక్షల చొప్పున ఇప్పటికే కేటాయించామన్నారు. అనంతరం ఎమెల్సీ తోట త్రిమూర్తులును, రైస్‌మిలర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరిని అగ్నికుల క్షత్రియులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మీగడ శ్రీనివాస్, మొండి భవాని, కాటా సత్తిబాబు, కాటా లలిత, ఆబోతు భద్రం, కాటా బుజ్జి, జంపా రాంబాబు, సింగిడి చిన్నయ్య, మొండి మురళి పాల్గొన్నారు.

మేలు చేసే నాయకుణ్ని ఎన్నుకోండి

మండపేట: మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించామని చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. జిల్లా రైస్‌మిల్లర్ల సంఘ అధ్యక్షుడు వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరితో కలిసి బుధవారం ఆమె 7వ వార్డు ఎస్సీ పేటలో ఎన్నికల ప్రచారం చేశారు. కౌన్సిలర్ సతీష్ వారిని ఎస్సీ పేటలోని ప్రతి ఇంటికీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ రూ.కోటి వరకూ వెచ్చించి వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకు వేసి తోటను , ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావును గెలిపించాలని పట్టాభి కోరారు. ప్రచారంలో 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, నాయకులు కొడమంచిలి భాస్కరరావు, మందపల్లి సంజీవరావు, మందపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

తోటకు మద్దతుగా కేశవరంలో ప్రచారం

మండపేట: ఎమ్మెల్యే అభ్యర్థి త్రిమూర్తులు, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు విజయాన్ని కోరుతూ కేశవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు సలాది శివ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు తుపాకుల ప్రసన్నకుమార్ తదితరులు ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట పృథ్వీరాజ్

మండపేట: గత మూడేళ్లుగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేసిన అభివృద్ధిని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని చూసి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని 27, 29 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చోడే శ్రీకృష్ణ, వార్డు కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, పిల్లి శ్రీనివాస్‌లతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ముమ్మిడివరపు బాపిరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు మీగడ శ్రీనివాస్, షేక్ అలీఖాన్ బాబా, అధికారి శ్రీను, ఈలి తాతాజీ, పేకేటి మాణిక్యం, సాధనాల శివ, కోళ్ల శ్రీను, కనికెళ్ళ ప్రసాద్, సన్మాల ధనరాజ్ పాల్గొన్నారు.

మానవ మనుగడకు శ్రామిక శక్తే ఆధారం

కపిలేశ్వరపురం: మానవాళి మనుగడకు శ్రామిక శక్తే ఆధారమని మేడే కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. మండలంలోని అంగరలో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కామ్రేడ్ తోరాటి లక్ష్మణమూర్తి విజ్ఞాన కేంద్రం, అమరవీరుల స్మారక స్థూపం వద్ద మహనీయులకు నివాళి అర్పించారు. మేడే జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, యూటీఎఫ్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, టైలర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, వైద్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తల సంఘాలు, వడ్రంగి వృత్తిదారుల సంఘం, ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షుడు పి.సురేంద్ర కుమార్, మాజీ రాష్ట్ర కార్యదర్శి డీవీ రాఘవులు, పలు సంఘాల నాయకులు మేడేపల్లి కొండ పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తిగా పోరాటాలు సాగించాలి

రాయవరం: కార్మిక, కర్షక వర్గాలు ఎదుర్కొనే సమస్యలపై మేడే స్ఫూర్తిగా పోరాటాలు సాగిస్తామని సీఐటీయూ మండల కన్వీనర్ డి.ఆదిలక్ష్మి అరు. రాయవరంలో బుధవారం పలు సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ సీనియర్ నేత ఎస్.కృష్ణకుమారి మే డే జెండాను ఆవిష్కరించారు. మే డే ఉత్సవాన్ని ఉద్దేశించి అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్, స్కూల్ శానిటేషన్ ఆయా అసోసియేషన్ యూనియన్ నేతలు మాట్లాడారు. 'మేడే వర్ధిల్లాలి', కార్మికులారా ఏకం కండి..సమస్యల సాధనకు పోరాడండి' అంటూ సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, చిరుద్యోగులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్‌డే మీల్, స్కూల్ శానిటేషన్ అసోసియేషన్ నేతలు ఎం.కమల, ఎస్.నూకరత్నం, వి.తులసి, జి.దుర్గ, రజని, సిరికి చిన్నారి, తానాల పద్మ, జి.వరలక్ష్మి, చంద్రమళ్ల జ్యోతి, వింజమళ్ల వరలక్ష్మి, ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్స్ బి.దుర్గాప్రసాద్, జి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

కాజులూరు: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పని చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు విమర్శించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాజులూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజబాబు కార్మిక జెండాను ఆవిష్కరించారు. చాకిరేవుమెరకలో గీత కార్మిక సంఘ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ పెంకే సత్యనారాయణ, గొల్లపాలెంలో ఆటో యూనియన్ సభ్యులు, చేదువాడలో మండల కౌలురైతు సంఘ నాయకులు మేడే జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. వక్తలు మాట్లాడుతూ మే డే విశిష్టతను వివరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు గుట్టముక్కల శ్రీనివాస్, కురుపూడి భూచక్రం, అంగన్‌వాడీ సెక్టార్ లీడరు టి వరలక్ష్మి, సునీత, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.